THE ANDHRA PATRIKA, MADRAS

6 పేజీలు వెల 1 అణా.

Regd. No. M. 1116 సంపుటం 40. సంచిక 264 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 25-12-1953

అనంతపురం మంచినీటి సప్లయి: మంత్రి సంజీవయ్యగారి వాగ్దానం —2 వ పేజీ

ఆంధ్రపత్రిక

కొరియా ప్రధాన సమస్యా పరిష్కారమే ముఖ్యమని ప్రధానమంత్రి ఉద్ఘాటన —2 వ పేజీ

ఆంధ్రలో 500 మైనర్ ఇర్రిగేషన్ స్కీములు అమలుకు అభ్యర్థన

ఫ్రాన్సు కొత్త అధ్యక్షుడుగా ఎట్టకేలకు రీనే కోటీ ఎన్నిక

వెర్సలీసు, డిసెంబరు 23 : ఎట్టకేలకు ఫ్రెంచి పార్లమెంటు సభ్యులు దేశానికి ఒక అధ్యక్షుణ్ణి, 13 సార్లు ఓటు చేసిన అనంతరం ఎన్నుకొన్నారు.

ఇప్పుడు ఈ పదమూడో సారి ఓటింగులో దేశాధ్యక్షుడుగా ఎన్నుకోబడిన ఆయన పేరు రీనే కోటీ. వయస్సు 71 సంవత్సరాలు. కన్సర్వేటివ్ తత్వం కలవాడు.

ఈయనకు, జోసెఫ్ లేనియెల్‌కు 13 బాలెట్‌లో పోటీ పడింది. ఈయనకు అందులో 477 ఓట్లు వచ్చాయి. లేనియెల్‌కు 328 ఓట్లు వచ్చాయి.

రీనే కోటీ నార్మాండీవాడు. ఫ్రెంచి పార్లమెంటులో ఎగువ సభలో సభ్యుడుగా వుంటున్నాడు. 1948 నుంచి ఈ ఎగువ సభకు ఉపాధ్యక్షుడుగా పని చేస్తున్నాడు. యుద్ధానంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మూడింటిలో ఆయన నగర నిర్మాణ, పునర్నిర్మాణాలకు మంత్రిగా కూడా పనిచేశారు.

ఈయన ఫ్రెంచి మితవాదులలో ...

గుంటూరు-కర్నూలు రస్తాను జాతీయ రస్తాచేసి శ్రీశైలంపైగా తిప్పే సూచన

మద్రాసు, డిసెంబరు 24 : రాజధాని నగరాలన్నిటినీ జాతీయ రస్తాలలో కలపవలెనని కేంద్ర ప్రణాళిక ననుసరించి, కర్నూలు, గుంటూరు రస్తాను శ్రీశైలంమీదుగా రానివ్వవచ్చునని, అప్పుడు అందుకు అయ్యే ఖర్చు యావత్తూ కేంద్రమే భరించడం సమంజసంగా ఉంటుందని ఆంధ్రరాష్ట్ర ఆర్థిక, న్యాయ, దేవాదాయ శాఖల మంత్రి తెన్నేటి విశ్వనాథం గారు తలపెట్టినటుల తెలుస్తోంది. వారు శ్రీశైలానికి వెళ్ళివచ్చిన వెంటనే కేంద్రప్రభుత్వానికి ఈ విషయంలో ఆంధ్రప్రభుత్వంవారు యీ సంగతి ఆలోచించి లేఖ వ్రాయగలరని తెలుస్తోంది.

దక్షిణ దేశంలోని తీర్థయాత్రా స్థలాలు, పుణ్యక్షేత్రాలు, జాతీయ రస్తాలతో అనుసంధింపబడటంవల్ల ...

చీఫ్ ఇంజనీరు వెంకటకృష్ణయ్యర్ గారి ప్రకటన : గోదావరి గట్ల పెంపకం పరిశీలనకై నర్సాపుర సందర్శన

మూడు నాల్గు అడుగుల ఎత్తున సిమెంటు గోడ కట్టడం విషయం ఇంకా తేలలేదట

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

నర్సాపురం, డిసెంబరు 24 ఆంధ్రలో అమలుజరపడానికి మొత్తం సుమారు 500 మైనర్ ఇరిగేషన్ ప్రణాళికలు సిఫార్సు చేయబడినవని ఆంధ్రప్రభుత్వ ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యరుగారు నేడిక్కడ అన్నారు.

గోదావరి వరద ప్రమాద నివారణ కట్ట ఎత్తుపెంచే కార్యక్రమం, కృష్ణా రోడ్-రెగ్యులేటర్ బ్రిడ్జి నిర్మాణ కార్యక్రమాలను పరిశీలించి వాటికిసంబంధించిన ఉద్యోగులకు వివరంగా సూచనలు ఇవ్వడానికి చీఫ్ ఇంజనీరు నిన్న సాయంకాలం ఇక్కడికి వచ్చారు.

సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ కె. ఎస్. ఎస్. పిళ్లై, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీ వి. సూర్యనారాయణ, ... గారలుకూడా చీఫ్ ఇంజనీరు వెంకటకృష్ణయ్యర్ గారి వెంట వచ్చారు.

గోదావరి వరద ప్రమాద నివారణ కట్ట ఎత్తు ఎక్కువచేసే కార్యక్రమానికి మంజూరు చేయబడిన మూడుకోట్ల రూపాయలలో ఈ ఏడు ఇందుకు 75 లక్షల రూపాయలు ఖర్చు పెడతారు. ఇందులో కొంతభాగం ఈ కార్యక్రమ ...

'బి' 'సి' తరగతుల రాష్ట్ర ప్రతిపత్తికి స్వస్తి

ఫజల్ ఆలీ కమిషన్ నివేదిక ఫలితంగా జరగగలదని ఢిల్లీవర్గాల ఆశాభావం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 22 : రాష్ట్రాలను పునర్విభజించే కమిషను సభ్యుల పేర్లను గూర్చి, కమిషను విచారణాంశములను గూర్చి ప్రధాని ఈవేళ చేసిన ప్రకటన యిక్కడ రాజకీయవర్గాలవారికి హర్ష కారణమైంది.

కమిషను అధ్యక్షుడయిన గవర్నరు ఫజ్లాలీ ప్రతిభావంతుడైన న్యాయశాస్త్రవేత్త. ఆయన న్యాయశాస్త్ర పరిజ్ఞానముక మీషనుకు అత్యంత ప్రయోజనకరంగా వుంటుంది. మరొక సభ్యుడయిన పణిక్కరు చరిత్ర కోవిదుడుగాను, పరిపాలకుడుగాను, రాయబారిగాను ప్రసిద్ధివహించారు. కుంజ్రూ గారి విషయం చెప్పవలసిన పనేలేదు.

కాశీ-కన్యాకుమారి రస్తా

కర్నూలువద్దే వంతెన

ఢిల్లీకి ఆంధ్రప్రభుత్వ లేఖ

మద్రాసు, డిసెంబరు 24 : కాశీ నుంచి కన్యాకుమారిపోయే జాతీయ రస్తాను కర్నూలు మీంచి పోనిచ్చి, కర్నూలువద్దనే వంతెనను నిర్మించాలని ఆంధ్రప్రభుత్వంవారు కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాసి యున్నారు. ఈ సందర్భంలోఉన్న అభిప్రాయ భేదాలను సర్దుబాటు చేసుకొని వీలైతే ఏకాభిప్రాయానికి రావడానికి ఉభయ రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు సమావేశమవుతున్నారు.

హైదరాబాదు ప్రభుత్వం వారు ఆలంపూర్‌కి 28 మైళ్ళ దూరంలో ఉన్న ...

(3 వ పేజీ చూడుడు)

రోడ్ల నిర్మాణానికి ఆంధ్ర ప్రభుత్వ ప్రణాళిక

కోటి రూపాయల ఖర్చుకు ప్రతిపాదనలు

మద్రాసు, డిసెం 23 : ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన నాటి నుండీ నాల్గు నెలల పర్యంతము రస్తాల పనులకు, మరమ్మతులకు గవర్నరు గారు రూ. 80 లక్షలు కేటాయించారు. రాబోయే బడ్జెటులో రాష్ట్రంలోని ప్రభుత్వరస్తాల మరమ్మతులకు రూ 70 లక్షలు, జాతీయరస్తాలమరమ్మతులకు రు 10 లక్షలు, ప్రభుత్వ రస్తాల కొత్త పనులకు రూ. 15 లక్షలు, జాతీయ రస్తాల కొత్త పనులకు రూ 30 లక్షలు, ... 135 లక్షలు ...

బియ్యం వ్యాపారం

ఆంధ్రరాష్ట్రంలో భూగర్భ శాస్త్ర పరిశోధన

ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల ఆదుర్దా

కెరియా మరి అర్థరు హతం: మరణశిక్ష అమలు



ఆంధ్రలో సమాజవికాస, జాతీయ వికాస కార్యక్రమ కేంద్రాలు

ఇంటివరకు ప్రభుత్వం నిర్ణయించలేదట

ఆగ్నేయాసియా దేశాల సమస్యలపై ప్రధానుల సభ

సింహళప్రధాని సూచన: ఆహ్వానాలు

(6 వ పేజీ చూడుడు)

ఎమ్మిగనూరులో చేనేత పరిశోధన కేంద్రం

—శ్రీ త్రివేది ప్రారంభోత్సవం

(3 వ పేజీ చూడుడు)

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ మార్గశిర బ॥ పంచమి 1953 సం॥ డిశెంబరు 25 శుక్రవారం శు॥ పంచమి తా 6-34 మఖ రా 11-4 వర్జ్యం ప 10 40 ల 12-24 వ.

బ॥ షష్ఠి డిశెంబరు 26 శనివారం శ॥ షష్ఠి తా 7.34 పుబ్బ రా 2-15 వర్జ్యం ప 8-33 ల 10-39 వ.

ఆంధ్రపత్రిక

(మహాభారతము)

శ్రీ విజయ సం॥ మార్గశిర బ॥ పంచమి శుక్రవారం

భాషా రాష్ట్రాలు

భారతజాతి ఐకమత్యాన్ని పెంపొందించుటకు, భారత రాష్ట్రాల సమితిని బలిష్ఠ మొనర్చుటకు, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ అవసరమని మనము గ్రహించిన, అట్టి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఏ సిద్ధాంతం ప్రకారం, ఏ ప్రాతిపదికపై జరగాలన్న సమస్యను ...

... అంశాల"ని నెహ్రూ కమిటీ వివరించింది. కమిటీవారు ఈ విషయాన్ని సాకల్యంగా చర్చించారు "ఏ రాష్ట్రమైనా విద్యా విషయకంగా అభివృద్ధి చెందిన, ఆ రాష్ట్రభాషలో జరిగిందని వ్యవహారాలను నిర్వహించవలసియున్న ఆ రాష్ట్రం ఏక భాషా రాష్ట్రంగా వుండక తప్పదు. ఏ రాష్ట్రమైనా బహుభాషా రాష్ట్రంగావున్న అనుక్షణం ఇబ్బందులు కలుగుతూవుంటవి. విద్యాబోధన అనేక భాషలలో జరుగవలసి వుంటుంది. పరిపాలనా వ్యవహారాలను కూడా అనేకభాషలలో సాగించవలసి వుంటుంది. కనుక రాష్ట్రాలను భాషాప్రయుక్త రాష్ట్రాలుగా పునర్నిర్మించడం ఆవశ్యకమవుతున్నది. ఒక ప్రాంత సంస్కృతి, సంప్రదాయం, ఆచార వ్యవహారం, సాహిత్యం ఇత్యాది విషయాల విశిష్టతకు ఆ ప్రాంత భాష ఎంతగానో తోడ్పడుతుంది. ఒక భాషాప్రాంతంలో ఇవన్నీ కూడా ఆ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతవి. రాష్ట్రాల పునర్నిర్మాణ సందర్భంలో గమనింపవలసిన మరొక ప్రధాన విషయం ప్రజల అభిమతం ...

1954 ఆఖరు వరకు డిటెన్షన్ చట్టం అమలు

పార్లమెంటు ఉభయసభల ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 23: ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంపై ఈ పెళ చర్చ జరిగిన పిదప వాటి మొదట నిర్ణయించిన లేదివరకు ఆ నాగా వచ్చే సంవత్సరం డిసెంబరువరకు చట్టము అమలు చేస్తూ వుండవలసిన ఆవశ్యకత యెంతైనా వున్నదనే ప్రతిపాదనను పార్లమెంటు ఉభయసభలూ ఆమోదించినవి.

...

"ఈ చట్టాన్ని సరిగ్గా, సద్భావంతో అమలు చేస్తున్నారా? అది మరొక సంవత్సరం అమలులో వుండాలా? అనే విషయాలను మాత్రమే సభవారు విచారించాల్సి వున్నది."

ప్రతిపక్షవర్గం వారి సవరణ వీగిపోయింది.

...

ప్రజాసభలో చట్టం ఆమోదం

1954 సం॥ డిసెంబరు 31 వరకు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టమును అమలు చేయాలని కోరే అధికార ప్రతిపాదనను ప్రజాసభవారు ఈ వేళ ఆమోదించారు.

"కొరియా ప్రధాన సమస్యా పరిష్కారమే ముఖ్యం"

అవసరమయితే ఖైదీల హితబోధ గడువు పెంచాలని ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, డిసెంబరు 23: "కొరియా యుద్ధవిరమణ ఒప్పందానికి సరయిన అర్థమే చెప్పాలన్నది నిజమే. అయితే అసలు కొరియా ప్రధాన సమస్యను పరిష్కరించటమున్నదే ముఖ్యాంశమని ఎప్పుడూ మరిచిపోకూడదు. పెద్ద ఒప్పందానికి దారితీసే చిన్న ఒప్పందాల ద్వారా ఆ ప్రధాన సమస్యా పరిష్కారాన్ని సాధించకలుగుతాము. ...

"ఖైదీలకు నచ్చచెప్పటానికి ఏర్పాటయిన 90 రోజుల గడువులో బహు కొద్దికాలం మాత్రమే ఆ కార్యక్రమం జరిగింది. ఎంతో మంది ఖైదీలకు ఆ అవకాశం లభించలేదు. అసలు ఈ కార్యక్రమమంతా కొంత ప్రయోజనాన్ని సాధించటానికే కనుక, కొంత కాలం ఆ గడువును పెంచటం అవసరం. ...

... ఈ విషయంమీద వెంటనే చర్చ జరపవలసిన బాధ్యత ఐక్యరాజ్య సమితికి ఉన్నది. శీఘ్రవరికన్నా ముందుగానే సమితి సమావేశం జరగాలి. ఇప్పటినుంచీ కొరియాలో జరిగే సంఘటనలకు ప్రాంతీయ సేనానులపై బాధ్యులుగా వదిలి చేయటం తెలివిగల పనికాదు.

గడువు పెంచకపోయినప్పటికీ, తటస్థసంఘం బాధ్యత, కాపుదారీ సేనలబాధ్యత మరి కొన్నాళ్ళవరకూ ఉన్నవి. ఈ వ్యవధిలోపల ఖైదీలందరికీ స్వేచ్ఛగా నిర్ణయం చేసుకునే అవకాశాలను ఇచ్చేబాధ్యత తటస్థ సంఘంమీద ఉన్నది. తటస్థ సంఘ సభ్యులుగను, అధ్యక్షులుగాను ఇండియా ఉన్నది. కనుక ఈ విషయంలో ఇండియాకు ప్రత్యేక బాధ్యతలు ఉన్నవి.

జనరల్ తిమ్మయ్య ప్రతిపాదన

తటస్థసంఘానికి భారతదేశం తరపున అధ్యక్షుడుగా ఉన్న లెఫ్టినెంట్ జనరల్ తిమ్మయ్య గడచిన 90 రోజుల్లో ఖైదీలకు నచ్చచెప్పే కార్యక్రమం ఏవిధంగా జరిగిందో వివరిస్తూ ఉభయపక్షాలకూ నివేదికను సమర్పించబోతున్నారు. తాము తమ బాధ్యతను ఎందువల్ల నిర్వర్తించలేకపోయినదీ ఆయన అందులో వివరిస్తారు. అంతే కాక ప్రస్తుత ఒప్పందంలో మార్పు చెయటంకానీ, కొత్త ఒప్పందం చేసుకోవటంకానీ చేయవలసిందని ఉభయపక్షాలకూ సూచిస్తారు. కొత్త ఒప్పందం చేసుకుని ప్రతిష్టంభన తొలగించే అవకాశం ఇంకా ఉన్నది." అని ఆయన వివరించారు.

అనంతపురం మంచినీటి సప్లయి ప్రణాళిక

ప్లానింగ్ మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారివాగ్దానం

అనంతపురం, డిసెంబరు 23: స్థానిక సంస్థలు ప్రజారోగ్యము కాపాడుట ప్రథమ కర్తవ్యము. అందులో నీటి వసతి ప్రాధాన్యము వహించును. నీటి వసతులు కల్పించుటకు రాష్ట్రములోని వివిధ స్థానిక సంస్థల పంచవర్ష ప్రణాళిక తయారు చేయబడినది. అందులో అనంతపురమునకు ఏ స్థానము ఇవ్వబడినదో తెలియదు కాని ప్లానింగు కమిషన్‌వారు నీటివసతి కొరకు ...

... కలదు. కాబట్టి ఆ భవనములు ఆస్పత్రికి ఇవ్వబడవు. కొత్త భవనములే, కొత్త పాత గ్రామములకు అనుకూలముగు ప్రదేశమున త్వరలో నిర్మించుటకు ప్రయత్నింపబడును. అంతవరకు కొత్తయూరి ప్రజలకు పోలీసు ఆస్పత్రిలో మందులిచ్చు ఆచారము నిలిపి వేయకుండా సాగించుటకు ప్రయత్నిస్తాము."

పురపాలక సంఘమువారు తమకు ...

"నెల్లూరుజిల్లా కూడా వెనుకబడిన ప్రాంతమే"

జిల్లాకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ప్రకటన

నెల్లూరు, డిసెంబరు 21: రాయలసీమ జిల్లాలు, శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలతో పాటు నెల్లూరు జిల్లాను కూడా అభివృద్ధి చెందవలసిన ప్రాంతాలలో చేర్చవలసిన అవసరం వివరించుతూ నెల్లూరు జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి బి. కోదండరామిరెడ్డిగారొక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో ఇలా ఉన్నది:

"నెల్లూరు జిల్లాలోని పదమూడు తాలూకాలలోను కోవూరు నెల్లూరు తాలూకాలలోని పెండులమ్ముల ఎకరాల మెట్టప్రాంతం ఉన్నది. జిల్లా అంతటా కలసి వర్షాధారమైన మరి కొంత ...

"ఫ్రెంచి సేనలపై గట్టి దెబ్బ తీయాలి"

వియట్నాం ప్రజలకు హోషిమిన్ ఉద్బోధ

హాంకాంగ్, డిసెంబరు 23: ఫ్రెంచి బలాలమీద వియట్నాం ప్రజలు ఇంకా గట్టిగా దెబ్బ తీయాలని స్వతంత్ర వియట్నాం ప్రభుత్వ నాయకుడు హోషిమిన్ ఉద్బోధించినట్లు న్యూచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

స్వతంత్ర వియట్నాం ప్రభుత్వ 9వ వార్షికోత్సవ సందర్భంలో ఆయన తన ...

పొగాకుఎగుమతులకు సత్వర చర్యలు

రఫీ అహమ్మద్ కిద్వాయికి మంత్రి లచ్చన్నగారి విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 23: విదేశాలకు పొగాకు ఎగుమతిని ఇతోధికంగా పెంపుదల చేయటానికి సత్వర చర్య తీసుకోవలసిన ఆవశ్యకతను గురించి కేంద్ర ఆహార మంత్రి రఫీ అహ్మద్ కిద్వాయికి తెలియజేశామని ఆంధ్ర వ్యవసాయమంత్రి గౌతు లచ్చన్నగారు ఇవాళ ఇక్కడ ఢిల్లీ నుంచి వస్తూ వెల్లడించారు.

ఆంధ్ర రాష్ట్రంలోని పొగాకు ఉత్పత్తిదార్లవద్ద సుమారు పంటికి పొగాకు బాపతు వల్లనే మిలియనుల పౌనుల నిలవ ఉండిపోయిందనీ. ధర పౌనుకు అణాలనుంచి అణాన్నరదాకా తగ్గడం జరిగిందనీ అన్నారు.

ప్రస్తుతం జరిగేలాగ వ్యాపారస్థులు కొనకుండా, పొగాకు ఎగుమతి వ్యాపారం రాష్ట్ర ప్రభుత్వాలే గా జరిపితే ఉత్పత్తిదారుకు కనీస ధరను గిట్టుబాటు చేయటానికి వీలవుతుందనీ తాము కేంద్ర మంత్రికి సూచించామన్నారు.

మన దేశంలో ఉత్పత్తి అయ్యే పొగాకు విస్తారం చైనా, రష్యా, జపాన్ దేశాలు కొంటవనీ, ఆ మూడు దేశాలలోనూ పొగాకు దిగుమతి వ్యాపారం ప్రభుత్వ పరంగానే జరుగుతోందనీ పేర్కొన్నారు.

పంచదార చెరుకు ఫ్యాక్టరీలకు అమ్మే సందర్భంలో ఉత్పత్తిదార్లకు ముట్టవలసిన ధరలవిషయంలో 'సీస్లా' పద్ధతిని చట్టబద్ధంగా వర్తింపచేయటం మానాలని కూడా కేంద్ర మంత్రికి సూచించామన్నారు. (పంచదార ధర ప్రాతిపదికగా దక్షిణభారత పంచదార మిల్లుల సంఘం సూచించిన పద్ధ ...

యూరప్ రక్షణ ఒప్పందం జరగాలి

... విసెన్‌హోవర్ మరొకసారి ఈ వేళ హెచ్చరించారు. అటువంటి వ్యవస్థ ఏర్పడకపోతే, యూరపు విషయంలో అమెరికన్ విధానం అతి ప్రధానాంశాల్లోనే మార్పుకోవలసి వస్తుందని ఆయన స్పష్టపరిచారు.

ఇదివరలో అమెరికన్ విదేశాంగ మంత్రి డలెస్, ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ లు ఈ విషయంపై యూరపు దేశాలను ఇటీవలనే హెచ్చరించి ఉన్నారు.

అమెరికా ప్రతి దిగుమతులు

విద్యుచ్ఛక్తి సప్లయికి డిపాజిట్ల పద్ధతి రద్దు

కర్నూలు, డిసెంబరు 24: విద్యుచ్ఛక్తి సప్లయి సౌకర్యం కావాలనేవారు విధిగా ప్రభుత్వానికి అడ్వాన్సు డిపాజిట్లు చెల్లించాలనే ఉత్తరువులను ఆంధ్ర ప్రభుత్వం రద్దు చేసింది. (స్వ. వి.)

"అమెరికా పాకిస్థాన్ సైనిక ఒప్పందం ఫలితంగా పాక్-భారత సమస్యల స్వరూపమే పూర్తిగా మారిపోతుంది"

ప్రధాని నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిశంబరు 23: ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు పార్లమెంటు ప్రజాసభలో విదేశాంగ విధానాన్ని గూర్చిన చర్చను ప్రారంభిస్తూ పాక్-అమెరికా మిలటరీ సహాయ ఏర్పాటులో దరిమిలా ఇండియా పాకిస్థానుల మధ్యవున్న సమస్యల అర్థం, ఆవరణం, అన్నీ గూడా పూర్తిగా మార్పు చెందుతున్నాయని ఆవేశంగా ఉద్ఘోషించారు.

డా॥ ఖరే మాట్లాడుతూ, పాకిస్థాన్ గనుక అమెరికా ఈ విధంగా బలపరిస్తే, ఇండియా తొను బలపర్చటం కోసం రష్యా, చైనాలవంటి కమ్యూనిస్టు దేశాల దగ్గరనుంచి సహాయాన్ని పొందాలని సూచించారు.

చర్చకు ప్రధాని రేపు సమాధానం ఇస్తారు.

ఇక నేటి ఉపన్యాసంలో ప్రధానమంత్రి పాక్ అమెరికా సైనిక వ్యవహారాలను గురించి ఈ అంశాలను పార్లమెంటుకు తెలియ జెప్పారు: పాకిస్థాన్ అమెరికాతో ప్రారంభించిన ఈ సైనిక సహాయ సమాలోచనలు మనల్ని ఒక్కళ్ళనేకాదు మన ఇరుగుపొరుగులలోవున్న అన్ని దేశాలవారిని గూడా దిగ్భ్రాంతులను చేసాయి. ఈ అన్ని దేశాలు వ్యవహారాన్ని గూర్చి ఏమనుకుంటున్నామో మనమూ అదే అనుకుంటున్నాము.

...రాన్ని గడించి, మనకును మళ్ళీ ఉపయోగించి ఇతరదేశాలను వంచించారు. వాటి స్వాతంత్ర్యాలను హరించారు. తిరిగి అటువంటిది జరగడం నాకు ఎంతమాత్రం యిష్టంలేదు.

మనం బలహీనంగా వున్నామని ఒకరి సహాయాన్ని అర్థించడంలో తప్పేమి వుండదని నాకు తెలుసు...

ఆంధ్రప్రభుత్వ ఆహార విధాన నిర్ణయం

విజయవాడలో అధికారుల సమావేశం

విజయవాడ, డిసెంబరు 24: ఆంధ్ర ప్రభుత్వపు భవిష్యత్ ఆహారవిధానం నిర్ణయించుటకు, దానిని అమలు జరుపుటకు రించుటకు ... వి. పి. బంగళాలో రెవిన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారి అధ్యక్షతన సమావేశం ప్రారంభమైనది. ఇందులో ముఖ్యజిల్లాలైన కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరిజిల్లాల జిల్లా సప్లయి ఆఫీసర్లు, నెల్లూరుజిల్లా సివిల్ సప్లయిల ఉద్యోగులు హాజరైనారు. రాష్ట్ర సివిల్ సప్లయిల కమీషనరు శ్రీ యం. పి. పాయి, ప్రభుత్వ ఆహార శాఖ కార్యదర్శి యం. టి. రాజు, అసిస్టెంటు కార్యదర్శి శ్రీ రామలు నాయుడు, రెవిన్యూబోర్డు అసిస్టెంటు కార్యదర్శి కొండలరావు, ఆహారశాఖ ప్రాంతీయ డైరెక్టరు మహబూబ్ మియా, డిప్యూటీ డైరెక్టరు కేశవ నారాయణగార్లుకూడా పాల్గొన్నారు.

పి. టి. ఐ. విలేఖరి యిలా వ్రాస్తున్నాడు:

"ఇతర విషయాలతోపాటు యీ సమావేశంలో ఆంధ్రకు అనుకూలపున్న మద్రాసు, మైసూరు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలలో యేయే సరిహద్దుల్లో ఎంతవరకు ఆంధ్రనుంచి బియ్యం ...

...గాలని మిల్లర్లు కోరారు. మద్రాసు యాక్టుతో స్వేచ్ఛగా వ్యాపారం చేయదలచుకున్న వారికి ఎవరైనా సరే - మిలర్లు, రైతు, ఏజంటువారికి ఆ అవకాశమియ్యాలని రైతుల తరఫున కోగంటి వెంకట్రామయ్యగారు కోరారు. ఉద్యోగుల సమావేశం యింకా జరుగుచున్నది. (స్వ. వి.)

తాడేపల్లిగూడెం వాణిజ్య మండలి అభ్యర్థన

తాడేపల్లిగూడెం వాణిజ్యమండలి వారు శ్రీ కొల్లిపర కోటేశ్వరరావుగారి అధ్యక్షాన ఒక వినతిపత్రం సమర్పిస్తూ మద్రాసురాష్ట్రంలో ఎక్కువగా వాడుచుండే పుష్పడు బియ్యంగా మార్చుటకు తాడేపల్లిగూడెం వర్తకులు విపరీతంగా ధాన్యం నిల్వచేసి వుంచారనీ, ఆ రాష్ట్రానికి ఎగుమతి చేసుకొనుటకు యిదివరకే చేసుకొని వున్న వప్పందముల అనుకూలముగాను యీ ధాన్యం ఎగుమతిచేయనివ్వాలని కోరారు. ...

పర్మిటువిధానం సంతృప్తికరంగా పనిచేయజాలదనీ, ఎగుమతి అయ్యేవరకుకు మణుగు 1 కి 1 రూ. చొ॥ లెవీ చెల్లించగలమనీ, యీ ప్రాంతంలో పుష్పడు బియ్యం వాడకం లేదుగనుక జనవరిదాటితే యీ సరుకు పనికిరాదు గనుకనూ, వర్తకుల క్షేమందృష్ట్యా రైతుల కార్యాలు రక్షించాలన్న ప్రభుత్వ ఆశయమునకు విరుద్ధంగా లేమగనకనూ, యీ నిలిచిపోయిన సరుకు ఎగుమతిని నిషేధించరాదని కూడ అందులో పేర్కొన్నారు.

బోరగుడి పంచాయతీ ఎన్నిక ఖాయం

కృష్ణాపురం, డిసెంబరు 21: బోరగుడి పంచాయతీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ పల్లకేను రాజారావుగారి ఎన్నిక ఖాయపరుస్తూ బందరు జిల్లా మునసబు గారు తీర్పు చెప్పారు.

ఆఫ్రికా ఖండంలో అతి ఉద్రిక్త పరిస్థితి

బ్రహ్మాండమైన సమస్యగా పరిణమిస్తుందని ప్రధాని నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 23: "అనతికాలంలోనే ఆఫ్రికా వ్యవహారం ప్రపంచంపైనే సమస్యగా రూపొందుతుంది దాన్ని పెద్దరాజ్యాలు అని చెప్పుకుంటున్న రాజ్యాలు సవ్యంగా శాంతియుతంగా పరిష్కరించ పూనుకుంటే సరే సరి, లేదా ఈ సమస్యవల్ల ఎన్నో ఉపద్రవాలు ఉత్పన్నం అవుతాయి," అని భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు పార్లమెంటు ప్రజాసభలో విదేశాంగ నీతిని గూర్చి మాట్లాడుతూ అన్నారు.

ఆసియాలో స్వాతంత్ర్యోద్యమాలు ఈ యుగంలో ఎట్లా ప్రముఖమైన చారిత్రిక సంఘటనాలో అట్లాగే ఆఫ్రికాలో వలస రాజ్యాధికారుల మీద బయలు దేరిన విపదాలు కూడా ఈయుగ లక్షణాన్ని వ్యక్తంచేస్తున్న ప్రధానఘట్టాలు. అందువల్ల ఆఫ్రికాలో ఈ స్థితికి కారకములైనట్టి పెద్ద రాజ్యాలవారు ఈ మహా సత్యాన్ని గుర్తించి బుద్ధిమంతంగా వ్యవహరించి, ఈ వ్యవహారాలను సర్దుబాటు చేసు...

...కాలం వలస రాజ్యాల పద్ధతులను చూస్తే నాకు కష్టముగున్న. ఆశ్చర్యం వేయటంలేదే, ఈ రాజ్యాలు కొన్ని ప్రాంతాలపట్ల ఒకరకమైన విధానాన్ని, మరికొన్ని ప్రాంతాలపట్ల అందుకు విరుద్ధమైన పద్ధతిని అనుసరించడం ఏమిటో అర్థంకాదు. అని ఆయన అన్నారు.

... గోల్డుకోస్టు, కొంతవరకు నైజీరియా, ఇప్పుడు సూడాన్, ఈ ప్రాంతాల్లో తప్ప తక్కిన అన్నిచోట్ల పరిస్థితి చాలా ఘోరంగా వుంది. ఈ ఆఫ్రి...

...తత్వానికి, టోటలిటేరియా నిజంకు, ఫాసిజంకు, ఏమన్నా భేదంవుందా? నాకేమీ కన్పించడం లేదు అని నెహ్రూ అన్నారు.

కొరియాలో ఖైదీలకు హితబోధ గడువు సమాప్తి

పొడిగించటానికి తటస్థ సంఘ అసమ్మతి

పాన్‌ముంజాన్, డిసెంబరు 24: స్వదేశాలకు తిరిగి పోగోరని కొరియా యుద్ధ ఖైదీలకు స్వపక్ష ప్రతినిధులు నచ్చచెప్పే నిమిత్తం కొరియా యుద్ధవిరమణ ఒప్పందంలో ఇవ్వబడ్డ గడువు నిన్న అర్ధరాత్రితో ముగిసింది. గడువు పొడిగించాలని కమ్యూనిస్టు ప్రతినిధులు ఈ పేళ మళ్లీ కోరగా, తటస్థసంఘం తోసి వేసింది.

నచ్చచెప్పటం అనుకున్న 90 రోజుల్లోనూ జరగలేదుగనుక గడువు పెంచాలని పోలెండ్, జెకోస్లోవేకియా ప్రతినిధులు కమ్యూనిస్టులపక్షాన వాదించారు. కాని ఇండియా, స్విట్జర్లాండ్‌లు గడువు నిన్నటితో ముగిసి పోయిందని చెప్పి, మెజారిటీబలంతో కమ్యూనిస్టుల కోరికను తోసివేసింది.

చివరిరోజయిన నిన్న కమ్యూనిస్టులు 250 మంది ఖైదీలకు నచ్చ చెప్పగా, 11 మంది మనసు మార్చుకున్నారు ...

...చేయగలమని ఆయన ప్రకటించారు. జనవరి 22 తరవాత మిగిలివున్న ఖైదీలంతా పౌరులు కావలసిందేనని ఆయన ఉద్ఘాటించారు.

నిన్న ఒక ఉత్తర కొరియన్ ఖైదీ ఇండియాకు వెళతానని వెల్లడించాడు.

రీ హామీ

భారత సేనలు విడుదలచేసే లోపుగా ఖైదీలు తప్పించుకుని పారిపోయేందుకు తాను రెచ్చగొట్టేదిలేదని, సింగ్మన్‌రీ నేడు హామీ ఇచ్చినట్లు వాషింగ్టన్ లోని రాజకీయ వర్గాలు తెలియజేస్తున్నారు. అమెరికన్ ప్రతినిధి డీన్‌కి రీ ఈ హామీలను ఇచ్చారట.

గడువుకు తరవాత ఖైదీలను విడుదల చేస్తే నాల్గు దొమ్ములు జరగవచ్చునని వాషింగ్టన్ అధికారులు భావిస్తున్నారు.

దేరాలకు అద్దెలు

వసూలుచెయ్యాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదట

కర్నూలు, డిసెంబరు 24: ఈపట్టణంలోని డేరాలలో ఉంటున్న ఉద్యోగులవద్దనుంచి ప్రభుత్వం అద్దె వసూలు చేయడం ప్రారంభించనున్నదని తెలుస్తున్నది. డేరాలలోనివారికి నీళ్ళసప్లయి, విద్యుచ్ఛక్తిసప్లయి మొదలైన సౌకర్యాలకు ఏదో ఒక విధమైన అద్దె వసూలుచేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

రంగూన్ సమీపంలో భారతీయ వర్తకుని హత్య

రంగూన్, డిసెంబరు 23: రంగూన్‌లో వ్యాపారం చేస్తున్న భారతీయ వర్తకుడు శ్రీ రాంలాల్ సు ... ఎవరు చంపారో తెలియలేదుగాని, రంగూన్‌కు 9 మైళ్లదూరంలో సైకిలుపై అతణ్ణి కాల్చి చంపేశారు.

శ్రీ రాంలాల్‌కు రంగూన్‌లో వ్యాపారం వుంది. నగరానికి దూరంగా వున్న జాక్సన్ అనేచోట ఆయన నివాసమై వుంటాడు. ఈ హంతకులు ఆయన ఇంటి మీదపడి, ఆయన్ను చంపి, ఆయన భార్యనుగూడా బాగా గాయపరిచారు. వేలాది రూపాయల నగదును, 400 తులముల బంగారాన్ని ఎత్తుకుపోయారు.

శ్రీ రాంలాల్ కుమారుడు 11 ఏండ్లవాడు కూడా ఈ హంతకులు కాల్చేసారని చూడారుగాని, అతను నిరపాయంగా తప్పించుకు బయటపడ్డాడు.

ఎమ్మిగనూరు చేనేత పరిశోధన కేంద్రం

(1-వ పేజీ తరువాయి)

ఇరసైస్థలం ... సేవవిషయంలోవచ్చిన వివాదాన్ని వివరించారు. ఆ స్థలాల యజమానులు ఎకరానికి 600 నుంచి 900 రూపాయ లిమ్మనికోరగా ...

...నానికి 1,80,000 రూపాయలు కావాలని అంచనా వేయబడిందనీ అందుకుగాను పురవాసులు ఇంతవరకు 1,05,000 రూపాయలు విరాళంగా ఇచ్చారనీ ప్రభుత్వంవారు పాథ రణంగా ఇచ్చే 35000 రూపాయల గ్రాంటు ఇస్తే వచ్చే సంవత్సరంలోగానే భవననిర్మాణం పూర్తి చెయ్యడానికి వీలుగా పురపాలకులు మిగతా సొమ్ము విరాళంగా ఇస్తారని వివరించారు. జిల్లాబోర్డుకానీ, లేదా ప్రభుత్వంగాని నిర్వహించడానికి ఇష్టంపడేటట్లయితే ప్రసూతి వైద్యశాల భవనంతో సహాయేర్పాటు చేయడానికి పురవాసులు సిద్ధంగా వున్నారనివివరించి, జిల్లాబోర్డువారిని ఇందుకు ఒప్పించవలసిందిగా పంచాయతీబోర్డువాళ్లు గవర్నరును అభ్యర్థించారు.

గవర్నరు శ్రీ త్రివేదీగారు తమ సమాధానంలో ఎమ్మిగనూరు చేనేత సహకారరంగ ఉత్పత్తి విక్రయ సంఘం చేస్తున్న కృషిని ప్రశంసించారు. ...

...సహాయం చేస్తారని ఆశించినదనీ, స్వయం కృషితో అభివృద్ధి పొందటానికి ప్రయత్నించాలనీ గవర్నరు సలహా చెప్పారు. నిరంతర కృషి ఆశయ సాధనకు అవసరమనీ, ప్రజలు తమఅభివృద్ధికి కృషిచేస్తే ప్రభుత్వం కూడా సహాయపడుతుందనీ శ్రీ త్రివేదీగారన్నారు.

ఎమ్. పోమప్పగారి కృతజ్ఞతాభివందనలతో సభముగిసింది. గవర్నరు త్రివేదీగారు ఇక్కడినుంచి ఆదోని వెళ్లారు.

కాశీ కన్యాకుమారి రస్తా

(1 వ పేజీ తరువాయి)

హైదరాబాదు పోనిస్తే, కృష్ణపైనూ తుంగభద్రపై ఒక్కవంతెన కట్టితే సరిపోతుందనీ, ... అది సరియైన మార్గమనీ హైదరాబాదువారు అంటున్నారు.

...జాతీయరస్తాను మళ్లించవలెనని ఆంధ్ర ప్రభుత్వంవారు అంటున్నారు.

జాతీయరస్తాలను రాష్ట్రరాజధానులకు కలపడం ఒక ఉద్దేశ్యం గనుక ఈ రాజధానిమీదుగా జాతీయరస్తాను పోనివ్వాలని ఆంధ్ర ప్రభుత్వం వారు కేంద్రప్రభుత్వాన్ని కోరారని తెలుస్తోంది. ఈ రస్తా ఇటు పోనివ్వడానికి కృష్ణమీద, తుంగభద్రమీదా గూడా కేంద్రం రెండు వంతెనలు కట్టవలసి ఉంటుంది.

ప్రకటన

మదనపల్లి (చిత్తూరుజిల్లా) లో మా ఆంధ్రదినపత్రిక, పచ్చిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ G. వెంకటస్వామిగారిని 25-12-53 నుండి నియమించడమైనది.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

అప్పు తేలిక షరతులపై ఇవ్వబడును. ఇంగ్లీషులో మీ అవసరము వెంటనే వ్రాయండి. Sri G. S. MONGA, 15/2, Jawahar Nagar, Goregaon, Bombay.

రూ. 7,00,000 గెలవండి!

బ్రిటిష్ గ్రాండ్ నేషనల్

టిక్కెట్టు ఖరీదు రూ. 14-1-0. మెంబర్ షిప్పురూ. 8-12-0 టిక్కెట్టు పొమ్ము వరాపతి పర్దంచును కొని, శేక తూర్వారాగా నివసించి, పకోలంలో టిక్కెట్టు, పక్కా రసీదూ పొందవచ్చును. ఈ మంచి తరుణము పోగొట్టుకొనకుడు. వివరాలకు: Ch. V. N. రావు, షరాఫ్ ఖాజావారి వీధి, విజయనగరం.

బిట్ టెండరు నోటీసు

...

(సం.) జి. వి. నరసింహారావు, సూపరింటెండింగు యింజనీరు, విజయవాడ సర్కిల్, 13-12-53.

దక్షిణ రైల్వే

నోటీసు

నీలోకా గవర్నమెంటు రైల్వే మీది స్టేషనులకు గూడ్సు బుకింగు వసతులు

తాత్కాలికముగా యిదివరలో మద్రాసు, ఎగ్మూరు స్టేషను నుండి నీలోకా గవర్నమెంటు రైల్వేమీది స్టేషనులకు సరాసరి గూడ్సు బుకింగు వసతులు రద్దుపర్చబడి యుండెను. ఈ నిషేధము 1954 జనవరి 1 తేదినుండి రుపలించి ఆ తేది నుండి సరాసరి గూడ్సు ట్రాఫిక్ ప్రారంభింపబడును. ఆ తేదీ నుండి మద్రాసు ఎగ్మూరు స్టేషనునందు, నీలోకా గవర్నమెంటు రైల్వే మీది స్టేషనులకు సరాసరి పంపబడు కన్సైన్మెంట్లు అవసరమైన కష్టమ్ము నిబంధనలు, అప్పటికప్పటికి అమలులోకి వచ్చు యితర నిబంధనలకు లోబడి అంగీకరింపబడును.

ఈస్టిండియా రైల్వే

టెండర్లు

...

నీటిపనరుల అభివృద్ధికి ఎక్కువ కృషి చేయండి

తెనాలిలో ముఖ్యమంత్రి సలహా

తెనాలి, డిశంబరు 23: రాజధాని విషయమై అనవసర ఆందోళనకు స్వస్తి చెప్పి, నీటి వనర్ల అభివృద్ధికి వీలైనంత ఎక్కువ సహాయం ప్రభుత్వం వద్దనుంచి పొందడానికి కృషి చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం ...

... సంఘం, కోరకు కృషి చేస్తున్న సంఘం, జిల్లా రైస్‌మిల్లర్స్ సంఘం, కాఫీ హోటళ్ళ యజమానుల సంఘం మొదలైన సంఘాలవారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తులు సమర్పించారు.

ఆ తరువాత లజపతిరాయ్ మెమోరియల్ క్లబ్ ఆవరణలో జరిగిన బహిరంగ సభలో ప్రకాశం పంతులుగారు ఉపన్యసిస్తూ 1946లో తాను అవిభక్త మద్రాసురాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గాంధీజీ ఆశయాల కనుగుణంగా నిర్మాణ కార్యక్రమానికి నాలుగుకోట్ల రూపాయలు మంజూరు చేయడం మొదలైన విషయాలు ప్రస్తావించారు. తనను అధికారం నుంచి తొలగించి అధికారంలోకి వచ్చిన మంత్రివర్గం తాను ప్రబోధాహూత్యం సముద్ధరణకు నెలకొల్పిన సకల ... క్రయ విక్రయసంఘాలను రద్దుచేశారన్నారు. తొలి ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వముఖ్యమంత్రిగా పదవీస్వీకారం చేయగానే ఆంధ్రలో వెంటనే నీటిపారుదల సౌకర్యాల అభివృద్ధి ప్రణాళికలను అమలుజరపవలసిన అవసరం గురించి కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పడానికి ఢిల్లీవెళ్లామన్నారు. ...

వరదప్రమాద నివారణ సూచన

...

అంతలు మంజూరు చేయాలి

...

అరండేల్‌పేట నిర్మాణం

...

మంగళగిరికి ఆంధ్ర ముఖ్యమంత్రి రాక

...

కార్మికులలో సహకారోద్యమం

ముఖ్యమంత్రి ఆసక్తి

...

గుంటూరులో ముఖ్యమంత్రికి విజ్ఞప్తులు

...

కాకినాడలో ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

...

ఆంధ్రలో గరిష్ఠభూపరిమితి: వృత్తి అపకారాలు

అసెంబ్లీకి నోటీసు ఇచ్చిన రెండు బిల్లులు

మద్రాసు, డిసెంబరు 22: ప్రొంగూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొడాల కృష్ణమూర్తిరావు గారు కాంగ్రెసు పక్షానికి రెండు అనధికార బిల్లులకు నోటీసిచ్చారని తెలుస్తోంది.

ఇందులో ఒకటి వృత్తులనుకల్పించడానికి సంబంధించినది. రెండోదిభూవసతియొక్క గరిష్ఠప్రమాణాన్ని నిర్ణయించేది. వృత్తులకు సంబంధించినది ఈ విధంగా వున్నట్టుల తెలుస్తోంది. వృత్తులను అవలంబించే సందర్భంలో పౌరులందరికీ సమానావకాశాలు కల్పించబడయూ, వృత్తులను సమకూర్చేము యీ బిల్లు సంకల్పం.

... గుడు కొని నివ్వకీకూడా శాస్త్రోక్తముగా జైపెన్ను లేనందున, సనదు లేనందున లేక సర్టిఫికెట్ పొందకుండాను ఏ వృత్తినీ అవలంబించరాదు. ఒకవృత్తిని అవలంబించుటానికి అర్హతను సంపాదించిన వ్యవసాయదారుడు గాని లేదితరుడు గాని ఆ వృత్తిని తప్ప మరో వృత్తిని అర్హత పొందనంతకాలంలో అవలంబించరాదు.

అయితే అవ్యక్తిగాని అవ్యవసాయదారుడుగాని లేదాలను వృత్తి పనదులు భూమిని, భూమిమీద హక్కు నవదులు కొని పైన తెలిపిన ప్రకారం ఇంకో ...

హోమియో వైద్యుల విజ్ఞప్తి

...

ఆంధ్ర సుగర్సుతో రాయచూరాల వైఫల్యం

...

ప్రాథమికోపాధ్యాయుల విజ్ఞప్తి

...

రజకుల దాల సరస్వతి సమాజానికి గవర్నరు విరాళం

...

మోటారు వర్కర్ల దినోత్సవం

...

శృంగవరపుకోట తాలూకా

నీటి వనరుల అభివృద్ధి

శృంగవరపుకోట, డిసెంబరు 22: శృంగవరపుకోట తాలూకా నీటి వనరులను మహాసభ అహ్వానసంఘంవారు యీ నెల 17న ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారికి తాలూకాలోని నీటి వనరుల అభివృద్ధి గురించి ఒక విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

అరంపేట కట్ట మరమ్మతు చేయాలనీ, చిలకలగెడ్డ కట్టకు రిజర్వాయరు ఏర్పాట్లు చేసి ఆనకట్టలు నిర్మించాలనీ, వార్లపల్లి వద్ద 'సిస్టం' నిర్మించి 16 గ్రామాలకు సీగు సప్లయి చేయించాలనీ, శృంగవరపుకోటలో ఒక ప్రధాన ఆస్పత్రి, ప్రసూతి వైద్యశాల నెలకొల్పాలని అందులో కోరారు.

గుంటూరు "ఆంధ్ర సంసత్"

...

గుంటూరుజిల్లా రాజకీయబాధితుల సంఘాధ్యక్షుని ప్రకటన

...

తెనాలి న్యాయవాద సంఘం

...

మంత్రుల జీతాలు: శ్రీ వావిలాల వారి ప్రకటన

...

రోటరీక్లబ్ అధ్యక్షుని ఎన్నిక

...

కబాకా పట్ల బ్రిటిష్ వైఖరి

ఎంతమాత్రం మారదట

లండన్, డిశంబరు 22: బుగాండా రాజుకబాకా సవిపుత్రుతనిపూర్తి తమ నిర్ణయం లో ఇక ఎట్టిమార్పురాదని బ్రిటిషువలసమంత్రి లిటిల్‌టన్ చాలా స్పష్టంగా చెప్పివేశారు.

ఆయన్ను బుగాండా రాజుగా రానీయమని, రాజా ఒక్క సంవత్సరం ఆలోచించే అవకాశం చేయాలనికూడా ఆయన వ్యక్తంచేశారు.

...

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ

నూతన అధ్యక్షుడు

... చేత కొత్త అధ్యక్షునిని ఎన్నుకోవడానికి కలెక్టరు జి. యస్. శ్రీనివాసన్ గారి అధ్యక్షతను ప్రత్యేక సమావేశం జరిగింది. సంఘ సభ్యులలో ఒకరైన శ్రీ చిన్నప్పగారు అడ్వొకేటు ఆర్. శ్రీనివాసరావు గారి పేరు ప్రతిపాదించారు. పండిట్ యం. నారాయణరావుగారు దానిని బలపరిచారు. శ్రీనివాసరావుగారు అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

కావలెను

బుచ్చిరెడ్డిపాలెం(కోవ్వూరు)లో (నెల్లూరుజిల్లా) మా ఆంధ్ర దైనిక, సచిత్ర వార, భారతి మాసపత్రికలను వారిస్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ ఏజెంట్లు కావలెను.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

అతిమూత్ర వ్యాధి

వారం రోజులలో నెమ్మదించును

... (DIABETES) ...

కాకినాడలో హైకోర్టు స్థాపన

ఆంధ్రా అడ్వకేటు జనరల్ అభిప్రాయం

కాకినాడ, డిసెంబరు 21: ఆంధ్ర హైకోర్టు స్థాపించుటకు కాకినాడకూడ కనీసంయుక్తిగల పట్టణాలవలెనే తగిన ప్రదేశమేననీ, ఆంధ్ర అడ్వకేట్ జనరల్ శ్రీ జి. నరసరాజుగారు యిచట తమ గౌరవార్థం జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ తమ అభిప్రాయం వెల్లడించారు. ఈ స్వాగతసభకు ప్రముఖ వ్యాపారస్థులు, ఉద్యోగులు, న్యాయమూర్తులు, యింజనీర్లు, తదితరులు వచ్చారు.

శ్రీ నరసరాజుగారు ప్రసంగిస్తూ హైకోర్టును కోరే యితరపట్టణాలకంటె కనీసం కాకినాడకూడా తగిన ప్రదేశమనీ, చాలా న్యాయమైన యీ కోర్కె త్రోసివేయబడకుండా చూడడం యీ పురవాసుల ధర్మమనీ అన్నారు. ఈరోజుల్లో ప్రతివిషయం కూడా ఒక 'రాజకీయ రభస' గా తయారవడం దురదృష్టమని అంటూ హైకోర్టు విషయంలో అగతి పట్టకుండా వుంటుందని తాము ఆశిస్తున్నామన్నారు.

మున్సిపల్ ఛైర్మన్ శ్రీ సి. వి. కె. రావు ప్రసంగిస్తూ శ్రీ నరసరాజుగారి అభిప్రాయాలను బలపరిచారు. రాజకీయవేత్తగా తాము యీ కోర్కెను సాధించడానికి ప్రాణాలొగ్గగలమని హామీ యిచ్చారు. ప్రముఖ న్యాయవాది శ్రీ జి. వి. యస్. రావ్ మాట్లాడుతూ శ్రీ నరసరాజుగారు చిన్నవయస్సులో యింత వున్నత పదవికి నియమింపబడినప్పటికి వారి గాంభీర్యం, సామర్థ్యం ప్రశంసనీయమన్నారు. శ్రీ ఎం. వి. శాస్త్రిగారు సభికులకు అతిథులకు వందన మర్పించారు. (స్వ. వి.)

తిరుపతి కౌన్సిల్

బడ్జెటు ఆమోదం

తిరుపతి, డిసెంబరు 21: పట్టణ పురపాలకసంఘంవారు నేడు శ్రీ పి. యస్. గురవారెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై కమీషనరుగారు సమర్పించిన 1954-55 సం॥ బడ్జెటు అంచనాను ఉపసంఘ సిఫార్సుల పరిశీలనను పూర్తిచేసిన మరుపై ఆమోదించారు. బడ్జెటులో కమీషనరుగారు జతపర్చిన లేఖలో యిలా పేర్కొన్నారు.

సాధారణపద్దుక్రింద ప్రారంభ నిల్వ రు. 12,660 లు మొత్తం వచ్చే ఆదాయం 190770 రూ. లు. గతసంవత్సరం ఇది 181280 రు. లు మాత్రమే. మొత్తం అయ్యే ఖర్చు 180780 రు. లు గత సం. ఖర్చు 1,90,000 రూ. లు. మూలపద్దుక్రింద ఖర్చుచేయుటకు అదనపు నిధి లేమి మిగులలేదు. రోడ్లు [illegible] చేయుటకు కౌన్సిల్ వారు సొమ్ము కేటాయించాలి. మున్సిపల్ యింజనీరు సూచించిన యితర పనులకు కూడ డబ్బులేకపోయినది. ఆరోగ్యశాఖాధికారి సూచించినట్లు [illegible] ఒక లారీని, ఒక 'ట్రక్' ను వినియోగించుటకు, 16 [illegible] నృసింహతీర్థంలో ఒక ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించాలని సలహా యిచ్చారు."

చాలాసేపు చర్చలు జరిగిన పిదప 12-6 ఓట్ల తేడాతో [illegible] ఆమోదించారు. [illegible] శ్రీ జగన్నాధరావుగారు [illegible]. (స్వ. వి.)

కేంద్ర ఉపమంత్రి శ్రీ అలగేశన్

కర్నూలు, డిసెంబరు 22: కేంద్ర రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ గారు ఈ నెల 30 వ తేదీన బెంగుళూరునుంచి కర్నూలుకు వస్తారు. అక్కడ్నుంచి [illegible] 31 వ తేదీ [illegible] తిరుపతినుంచి [illegible] జనవరి 3 వ తేదీ [illegible] మద్రాసునుంచి [illegible]. (స్వ. వి.)

విరుపూరు తాలూకా రాజకీయ పాఠశాల

[illegible] డిసెంబరు 22. [illegible] 27, 28, 29 తేదీలలో [illegible] (స్వ. వి.)

ప్రభుత్వశాఖల మందగమనం

స్వామి సీతారాం విమర్శ

వినయాశ్రమం, డిసెంబరు 20:— బందరు-బాపట్ల రోడ్డు మరమ్మతు విషయంలోనూ, నిజాంపట్నం కాలువ వద్ద వంతెన నిర్మాణం విషయంలోనూ ప్రభుత్వం చేస్తున్న ఆలస్యాన్ని విమర్శిస్తూ యిప్పుడు ఆంధ్ర ప్రభుత్వం ఏర్పడినది కనుక జరిగిన ఆలస్యాలను, అన్యాయాలను కనుగొని త్వరలో సరిచేయవలెనని విజ్ఞప్తి చేస్తూ స్వామి సీతారామ్ ఒక ప్రకటన చేశారు. వినయాశ్రమ ఉపాధ్యాయ శిక్షణా నిలయం పాకలు మరమ్మతు చెయ్యడానికి అంచనాలు గత మేనెలలో పై అధికారులకు పంపినా ఇంతవరకు అవి మంజూరు చేయబడలేదని కూడా ఆ ప్రకటనలో ఉన్నది.

ఆంధ్ర ప్రభుత్వమూతన ఆహార విధానంవల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలు వివరిస్తూ మొదటిరకం బియ్యం, రెండవరకం బియ్యం ధరలకు మణుగు ఒకటికి రు 0-2-9 వ్యత్యాసం చాలదని స్వామి సీతారాం సూచించారు. ధాన్యం సేకరించే వారిసంఖ్య పెంచాలనీ, ఉత్పత్తిదారులు విక్రయించలేక దంచిన బియ్యం అమ్ముకోడానికి అనుమతించితే బాగుంటుందనీ, కొంత శిస్తు ధాన్యరూపంలో వసూలు చెయ్యాలనీ, గ్రామాలలోని సహకార సంఘాలు ధాన్యసేకరణ చేయడానికి అనుమతి ఇవ్వాలని కూడా స్వామి సీతారామ్ సూచిస్తున్నారు. సర్కారు శిస్తు అంతా నగదు కాక వస్తు యీ పావసూలు చేస్తే జనసామాన్యంలో ఆహార ఆరోగ్య విషయాలలో దురాచారాలు పోయి సదాచారాలు ఏర్పడగలవని స్వామి సీతారాం అభిప్రాయము.

రాజమండ్రిలో కవి సన్మానం

రాజమండ్రి, డిసెంబరు 21: 'జానకీపరిణయ' ప్రబంధకర్త-ఆశుకవి అయిన శ్రీ జానుపల్లి సత్యనారాయణ (గుంజనాపల్లి) గారికి నిన్న సాయంత్రము రాజమండ్రి విక్రమహాలులో సన్మానం జరిగింది. రాజమండ్రి నగర పితామహులు శ్రీ పెన్నేటి సత్యనారాయణగారు ఆశీస్సులతో సభను ప్రారంభించారు. కవి సుధాకర్ శ్రీ కరి చినజంకటరెడ్డి (ప్రౌఢభారతి వ్యవస్థాపకులు) అధ్యక్షత వహించారు. పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఇన్నమూరి వెంకయ్యశ్రేష్ఠి సహోద్యమ [illegible] స్వీకరించారు. పురపాలక సంఘ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు శ్రీ చేబ్రోలు [illegible] 'ప్రబంధరచన' పూర్వకవుల పోకడలనుగురించి ఉపన్యసించారు. శ్రీ జానుపల్లి సత్యనారాయణగారు తమ ఆశుకవితను, ప్రబంధకవితను శ్రావ్యముగా గానంచేసి శ్రోతల మెప్పు పొందారు. శ్రీ సత్యనారాయణ గారికి నూతన వస్త్రములూ-శాలువ యిచ్చి బహూకరించారు. సభానంతరం శ్రీ రంపకెంకటశాస్త్రి వందన సమర్పణతో సభ ముగిసింది.

రాజమండ్రి సంగీత విద్వన్మండలి వార్షికోత్సవం

రాజమండ్రి, డిసెంబరు 21: రాజమండ్రి సంగీత విద్వన్మండలి ప్రథమ వార్షికోత్సవం నిన్న సాయంత్రము 4 గంటలకు, శ్రీ తిరుపతి రాయ కోం గ్రాసు భవనములో శ్రీ శ్రీ పాదసుబ్రహ్మణ్యశాస్త్రిగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ తెలకపల్లి కృష్ణమూర్తి భాగవతారు ప్రార్థన చేసిన తర్వాత మండలి అధ్యక్షులు శ్రీ హరిగారూ, కోశాధిపతి శ్రీ బులుసు పాపయ్యశాస్త్రిగారూ మండలి స్థాపించబడిన మొదలు ఇంతవరకు ఎట్లు పని చేయుచున్నదీ వివరించి, మండలి ఇంకా బాగా పనిచేసే పలుకులు పలికారు. శ్రీ విజూరి సత్యనారాయణ(గారితో) పీటపై సం.ల వయసు కుమారుడు సహోదరునూ, శ్రీ దర్భముళ్ళ శేషగిరిరావు (ఫిడేల్) శ్రీ వారణాసి యజ్ఞనారాయణశాస్త్రి (మృదంగం) తో శ్రీ కోలిల [illegible] రంగా గానకచేరీ జరిపారు. శ్రీ అల్లు పోలియ్యగారి వందనములతో సభ ముగిసింది. (స్వ. వి.)

అఖిలభారత పారిశ్రామిక ధర్మ రాజ్యసాంస్కృతిక మహాసభలు

రాజమండ్రి, డిసెంబరు 23: అఖిల భారత పారిశ్రామిక ధర్మరాజ్య సాంస్కృతిక మహాసభలు యీ నెల 28 తేదీ విశాఖపట్నం పురమందిరములో జరుగును. శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ (భారత ఉపాధ్యక్షులు) [illegible] సాంస్కృతిక సంఘాధ్యక్షులు) ఈ సభను ప్రారంభిస్తారు. [illegible]

[illegible] (స్వ. వి.)

సూయజ్ సమస్యపై ముఖాముఖీ చర్చలు

పాకిస్తాన్ రాయబారి విందులో తిరిగిప్రారంభం

కైరో, డిసెంబరు 22: ఈజిప్టు ప్రతినిధులు, బ్రిటిషు ప్రతినిధులు నేడు ఇక్కడ పాకిస్తాన్ రాయబారి యింట్లో విందుకు హాజరై, తిరిగి సూయజ్ తగాదానుగూర్చి సమాలోచనలు ప్రారంభించారు.

ఈ సమాలోచనలలో బ్రిటిషు రాయబారి రాల్ఫ్ స్టీవెన్సన్ బ్రిటన్ తరఫున, లెఫ్టినెంట్ కల్నల్ గమాల్ అబ్దుల్ నస్సార్, మేజర్ సాలాసలేం లు ఈజిప్టుతరఫున పాల్గొన్నారు.

ఈ సమాలోచనల ఫలితంగా యీ తగాదా పరిష్కారం కావచ్చునని, ఇప్పుడు వీరు ఈ సమస్య పరిష్కారానికి గట్టిప్రయత్నాన్ని, కొత్త ప్రయత్నాన్ని చేస్తున్నారని యీ ప్రయత్నం క్రిస్మస్ పండుగలు వెళ్ళిన తర్వాత జరిగే ఇతరసమాలోచనలలో బాగా కనిపిస్తుందని యీ విందు ఏర్పాటు చేసిన పాకిస్తాన్ రాయబారి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

వారు చేసేటి యీ సమాలోచనల అదివరకు యీ రెండు దేశాలమధ్య పెరిగిన అనుమానాలు, అపనమ్మకాలు పోయినట్లు కన్పిస్తున్నదని, అంతా చాలా స్నేహభావంతో వ్యవహరించారనికూడా యీ రాయబారి చెప్పారు.

పాకిస్తాన్ చేజిక్కిన భారత పౌరులు

త్వరలో విడుదల

న్యూఢిల్లీ, డిసెంబరు 23: ఒక పాకిస్తాని కోర్టులో 15 మాసాలు శిక్ష విధించబడిన 14 మంది భారత పౌరులు త్వరలో విడుదల అవుతారని హాడిక్ ఆలీఖాను ఈ వేళ ప్రజాసభలో ప్రకటించారు.

ఒక ప్రశ్నకు సమాధానంగా ప్రధాని కార్యదర్శి ఇలా చెప్పాడు: రాజస్థానులో ఒక భారత సరిహద్దు స్థావరంవద్ద పాకిస్తానీ పోలీసులు ఇద్దరు హెడ్ కానిస్టేబుల్సును, 10 మంది పోలీసులను పట్టుకున్నారు. భారత భూభాగంలోనికి అక్రమంగా ప్రవేశించి పశువులను, దొంగిలించుకు పోతూ వుండిన సాయుధపాకిస్తానులను వెన్నాడుతూ వుండగా పాకిస్తానీ పోలీసులు చాటుమాటుగావచ్చి భారత సిపాయిలను పట్టుకున్నారు. ఇంకా యిద్దరినికూడా వారు పాకిస్తానుకు తీసుకునిపోయ్యారు. ఈ 14 మందికి అక్రమ ప్రవేశానికిగాను ఒక పాకిస్తానీ కోర్టు 15 మాసాలు కఠినశిక్ష విధించింది. ఆయుధ శాసనంక్రింద వారిపై మరో కేసుకూడా పెండింగుగా వున్నట్లు తెలుస్తున్నది.

ఈ విషయంగూర్చి పాకిస్తాను ప్రభుత్వంతో వ్యవహరించగా ఈ 12 మంది పోలీసులను విడుదల చేయడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఒప్పుకున్నది. ఇద్దరు సివిలియన్లుకూడా విడుదల అయ్యే అవకాశం వున్నది. భారత ప్రభుత్వంవారు తమ కస్టడీలో వున్న కొంతమంది పాకిస్తానీ పోలీసులను విడుదల చేస్తారు."

గుంటూరుజిల్లా కలెక్టరు గౌరవార్థం విందు

గుంటూరు, డిసెంబరు 21: గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ వి. కృష్ణస్వామిగారు యిచ్చటనుండి బదిలీ అయిన సందర్భంలో వారి గౌరవార్థం 'రెడ్ క్రాస్ సంఘంవారు' తేనీటివిందు చేశారు. గిల్డు ఆఫ్ సర్వీసు తరఫున శ్రీమతి మూర్తిగారు వినతిపత్రము సమర్పించారు. రెడ్ క్రాసు భవనంలో అడిషనల్ జిల్లాజడ్జి శ్రీ నాగిరెడ్డిగారు శ్రీ వి. కృష్ణస్వామిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీమతి నారాయణరావుగారు శ్రీమతి ఇందిరా కృష్ణస్వామిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

నాజ్ పురపాలకసంఘ అధ్యక్షులు శ్రీ చేబ్రోలు హనుమయ్యగారు కలెక్టరుగారి గౌరవార్థం టౌనుహాలులో తేనీటివిందు చేశారు. శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రిగారు కలెక్టరుగారి గుణగణాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

విజయవాడలో తపాలాశాఖవారి "సౌజన్యవారం"

విజయవాడ, డిసెంబరు 22: తంతి తపాలా శాఖవారి "సౌజన్య సప్తాహం" యిక్కడ నిన్న ప్రారంభించబడింది. ప్రజలు స్థానిక టెలిఫోను ఎక్స్చేంజి కార్యాలయానికి తపాలా ఆఫీసుకు, తంతి ఆఫీసుకు వెళ్ళి అక్కడ జరిగే కార్యక్రమాలను పరిశీలించారు. (స్వ. వి.)

తెనాలిలో సబ్ కోర్టు నెలకొల్పాలి

తెనాలి, డిసెంబరు 21: పట్టణ న్యాయవాదుల సంఘంవారు సమావేశమై 1953 సివిల్ [illegible] పట్టణంలో సబ్ కోర్టు స్థాపించాలని [illegible] రాష్ట్రప్రభుత్వమును [illegible] నియమించినారు.

వ్యవసాయ ఋణాలపై మద్రాసు ఆర్డినెన్సు

ఇతర రాష్ట్రాలుకూడా అనుసరించాలని కిసాన్ సమ్మేళనం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 23: మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన మారటోరియం ఆర్డినెన్సుకు హర్షాన్ని వెలిబుచ్చుతూ ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు అట్టి చర్య తీసుకోవాలని భారత కిసాన్ సమ్మేళన్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెసు యూనియన్) నిన్న ఇక్కడ మూడు రోజుల సమావేశంలో అభిప్రాయపడింది.

ప్రభుత్వం పొగాకు వ్యాపారాన్ని స్వయంగా తీసుకొని, తద్వారా 4½ కోట్ల మేరకు పేరుకుపోయిన నిల్వల ఎగుమతికి దోహదమివ్వాలని కోరారు. ప్రాధమిక చర్యగా పొగాకు పంట ఇన్సూరెన్సు పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచించారు.

సమ్మేళన్ శ్రీమతి భారతి జనని గౌరవాధ్యక్షురాలుగానూ, పార్లమెంటు సభ్యులు బి. ఆర్. రెడ్డిగారిని వర్కింగు అధ్యక్షులుగానూ ఎన్నుకున్నారు.

సహకారోద్యమంలో పనిచేసేవారికి శిక్షణ

ఉద్యమానికి అత్యవసరమని శ్రీ రామారావు ఉద్బోధ

బొంబాయి, డిసెంబరు 22: సహకారోద్యమానికి సంబంధించిన అన్నిరంగాల్లోనూ వ్యవసాయపరపతి, వ్యవసాయేతర పరపతి, మార్కెటింగు, మున్నగువాటిలో శిక్షణకు తగిన ఏర్పాట్లు ఉండడం అత్యవసరమనీ, సహకారోద్యమ భవిష్యదభివృద్ధి మంచి శిక్షణపొందిన డైరెక్టర్లు, సూపర్వైజర్లు, మేనేజర్లు, అధికారులు మున్నగువారిపై ఆధారపడివుంటుందనీ రిజర్వుబ్యాంకు మేనేజరు శ్రీ బి. రామారావుగారు ఈవేళ యిక్కడ ఉద్బోధించారు.

రిజర్వుబ్యాంకు భారతప్రభుత్వము కలసి సహకారశిక్షణను యేర్పరచిన కేంద్రకమిటీలో ఉపన్యసిస్తూ శ్రీ బి. రామారావు ఇంకా ఇలా అన్నారు.

కొత్తసహకార పరపతిసంస్థలను స్థాపిస్తేనేగాని, ఇప్పుడున్న సహకార పరపతిసంస్థలను బలపరిస్తేనే గాని పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయపరపతికి నిర్దేశించిన లక్ష్యాలు నెరవేరవు. కొత్తపరపతి సంస్థలను చక్కగా నిర్వహించడానికి సుశిక్షితులైనవారు కావాలి. ఈసంస్థ ఒక్క సహకార పరపతిసంఘాలలో పనిచేసే వారి శిక్షణకుమాత్రమే సంబంధించినదికాదు. అన్నిరకాల సహకారసంస్థలలో పనిచేసేవారి శిక్షణకు సంబంధించింది. సహకారసంస్థలు బాగా పనిచేయాలంటే వాటిలో పనిచేసేవారు మంచి శిక్షణ పొందినవారుగా వుండాలి.

ఈ సంస్థనిర్మాణంలో అనధికారులు, అధికారులు, కేంద్రప్రభుత్వ ప్రతినిధులు, రాష్ట్రీయప్రభుత్వ ప్రతినిధులు, రిజర్వుబ్యాంకు ప్రతినిధులు వున్నారు. అన్ని రకాల అధికారుల మధ్య సమన్వయ భావం యేర్పరచే ప్రయత్నము సహకారోద్యమ చరిత్రలో ఇది మొదటిది.

నివేదికలు తయారుచేయడంమాత్రమేగాక, ఫలితాలు చూపడం ఈకమిటీ కర్తవ్యము. ఈకమిటీ తయారుచేసే శిక్షణక్రమములకు తగిన ఆర్థికసహాయం లభిస్తుంది. ఇందుకుగాను రిజర్వుబ్యాంకు సంవత్సరానికి 8 లక్షల రూపాయలదాకా యిస్తుంది"

దేశములోని కోఆపరేటివ్ డిపార్టుమెంట్లు, కోఆపరేటివ్ బ్యాంకులు, ఇతర కోఆపరేటివ్ సంస్థలలో పనిచేసేవారి శిక్షణకు సమన్వయంతో కూడిన ఒకపథకాన్ని ఈ వేళ కమిటీ పరిశీలిస్తుంది. పూనాలోని కేంద్ర సహకారశిక్షణ కేంద్రమును విస్తరించే సూచన మూడునాలుగు ప్రాంతీయ శిక్షణాకేంద్రాలను స్థాపించేసూచన కమిటీ యెదుట వున్నది. ఈప్రాంతీయ శిక్షణసంస్థలకుగాను కేంద్రం రాష్ట్రీయ ప్రభుత్వాలకు 10 లక్షల రూపాయలు సహాయం చేయ సంకల్పిస్తున్నారు.

ఈ కేంద్రాలు గ్రామసంఘాల అధికారులతో సహా అన్నిరకాల అధికారులను తయారుచేస్తవి.

లండన్ లో 'చంద్రలేఖ' ప్రదర్శనం

ప్రధాని సహాయనిధికి వసూలు

లండన్, డిసెంబరు 21: గతరాత్రి లండన్ లో [illegible] 'చంద్రలేఖ' ను ప్రదర్శించి, టిక్కెట్ల మూలకంగా దాదాపు 1,400 రూపాయలు వసూలు చేశారని తెలుస్తున్నది. ప్రొఫెసర్ ఇ. వి. ఎస్. హాల్డేన్, [illegible] ప్రముఖులు ఈచిత్రాన్ని ప్రశంసించారు.

భారత సహాయ సంఘంవారు [illegible] సంస్థ ఇంకా అనేక భారత చిత్రాలను ప్రదర్శించబోతున్నది.

రాష్ట్రీయ వార్తలు

[illegible]

ఈ పట్టణ కాంగ్రెసు సంఘమునకు యీ దిగువవారు కార్యవర్గముగా ఎన్నికైనారు.

అధ్యక్షులు: జవ్వాది సుంకన్న గారు, ఉపాధ్యక్షులు: కె. లక్ష్మయ్య, కార్యదర్శి: ఎం. రంగన్న, స. రామలింగారెడ్డి, బి. నారాయణ, ఎం. నాగన్న, జి. వీరయ్య, గాదెల వెంకటరెడ్డి, వై. రామలయ్య, జి. నాగన్న, జె. బసప్పగారలు.

పెనుగొండ

ఈ గ్రామ కాంగ్రెసు సంఘమునకు యీ దిగువవారు కార్యవర్గముగా ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు: జి. రామిరెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీరాం బాలసుబ్బయ్య, కార్యదర్శి: డి. శ్రీనివాసరావు, బి. వెంకటరెడ్డి, అజంఖాన్, తాటూరి పుల్లయ్య, చెర్తురి ఓబళపతి గారలు.

ఆత్మకూరు

ఈ పట్టణ కాంగ్రెసు సంఘమునకు ఈ దిగువవారు కార్యనిర్వాహక వర్గముగా ఎన్నుకోబడిరి.

అధ్యక్షుడు: కె. ఆక్కిరాజు, ఉపాధ్యక్షుడు: ఎం. పద్మనాభాచారి, కార్యదర్శి: అర్మురి రామస్వామి, బి. బడేసాహెబు, బి. చిన్న శేషన్న, ఆర్. శేషారాం, ఎన్. పి. వెంకటరమణరావు, ఎ. అబ్దుల్ సత్తార్, పెలికంటి పద్మనాభయ్య, సారంగ కృష్ణమూర్తిగారలు.

తెనాలి

అభ్యుదయ సమితి అధ్వర్యాన స్థానిక కళాశాలలో శ్రీ యస్. వెంకట్రావుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది. శ్రీ విల్లభస్వామి, ప్రభాకర్జీ, గార్లు భూదానోద్యమంగురించి ఉపన్యసించారు. శ్రీ బి. నాగేశ్వరరావుగారు వారి ఉపన్యాసాలు తెలుగులో తర్జుమా చేశారు. శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు యీ ఉద్యమంలో ఆంధ్ర యితర రాష్ట్రాలకు తీసిపోదన్నారు. శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డిగారు రాయలసీమ వారి పూర్తి సహకారం వుంటుందని ప్రకటించారు.

శ్రీకాకుళం

పాలకొండ గ్రామంలో గత 15 దినములుగా శ్రీ శ్రీ శ్రీ స్వామి ప్రబోధానంద సరస్వతీవారు ఆధ్యాత్మిక విద్యనుగూర్చియు జీవితలక్ష్యమునుగూర్చియు ఉపన్యసించారు. వారి ఉపన్యాసముల ఫలితముగా పాలకొండ పురజనులు దివ్యజీవన సమాజమును స్థాపించారు. భవననిర్మాణమునకు, శ్రీ పార్వతి కృష్ణమూర్తిగారును, శ్రీ మహేంద్రుడు వెంకట జగన్నాధాచారిగారును, స్థలమును విరాళముగా యిచ్చారు. సమాజమునకు యీ దిగువ కార్యనిర్వాహక వర్గము ఎన్నుకోబడినది.

1. శ్రీస్వామి ప్రబోధానంద సరస్వతీవారు (ఆజీవ అధ్యక్షులు), 2. శ్రీ కండిపల్లి కొండలరావు, (ఉపాధ్యక్షులు.) సహాయ కార్యదర్శులు, శ్రీ పప్పన్నగారి జగన్నాధరావు, పప్పు సూర్యనారాయణ గార్లు కోశాధిపతి కోసుగంటి కృష్ణమూర్తిగారు.

తిరువూరు

తాలూకా కాంగ్రెసుసంఘ అధ్వర్యాన పోలవరం, బూరుగుగూడెం గ్రామాల్లో కాంగ్రెసుప్రచారం జరిగినది. బహిరంగసభలకు శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు. తమ్మిలేరు ప్రాజెక్టు నిర్మించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు ఆమోదించబడెను.

తిరుపతి

దేవస్థానం సహాకార స్టోర్సుకు శ్రీ పి. మునుస్వామిరెడ్డి, శేషాచలంశెట్టి, సి. కృష్ణయ్యశెట్టి, యస్. వెంకటరెడ్డి, యస్. రామమూర్తిగార్లు డైరెక్టర్లుగా ఎన్నుకోబడినారు.

బాపట్ల

సుమారు 30 సంవత్సరాలనుంచి ఇండ్ల స్థలములు ఆక్రమించుకునివున్న 160 కుటుంబాలవారు శ్రీ ప్రగడ కోటయ్య, వేమవరపు వెంకటేశ్వర్లుగార్ల అధ్వర్యాన తాలూకా తహసీలుదారుగారిని కలసికొని వీటికి పట్టాలివ్వాలని కోరారు. [illegible] చారు. అనంతరం శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతన వెనుకబడినజాతుల సంఘ కార్యాలయంలో బహిరంగసభ జరిగింది. బొంత వెంకయ్య, షేక్ అబ్బాస్ సాహెబ్, శేవరపల్లి మస్తానురావు, దర్శి భావనారాయణ, కొడమూరి హనుమంతరావుగార్లు మాట్లాడారు.

ఆలూరు

[illegible] ఎన్నుకున్నారు.

గజేకల్లు

[illegible] వాయిదా పడినది.

రాష్ట్రంలో నిర్మిస్తున్న కొత్త వంతెనలు

జొగ్గేరువంతెనకు త్వరలో గవర్నరు ప్రారంభోత్సవం

మద్రాసు, డిసెంబరు 24: గోదావరిపై యీ రెండున్నర ఏండ్లలో ముందు గౌతమిపైన, తర్వాత వశిష్ఠపైన వంతెన నిర్మాణాలు కొనసాగించడానికి కేంద్రప్రభుత్వం వారు ఆంధ్రప్రభుత్వ ప్రతినిధులతో జరిపిన సంప్రదింపులవల్ల అంగీకారం కుదిరినటుల తెలుస్తోంది.

ఆంధ్రరాష్ట్రంలోజాతీయరహదారిపైనున్న వరం దగ్గిర రు 3 లక్షలు పెట్టి కట్టబడిన వంతెనను వచ్చేమాసంలో ఆంధ్ర రాష్ట్ర మరమ్మతు ఇలాకా మంత్రి ప్రారంభోత్సవం చేయనున్నారు. నెల్లూరు, కడప రహదారి జొగ్గేరుపై సుమారు రెండు లక్షల రూ.లతో పూర్తి చేయబడిన వంతెనను ఆంధ్ర రాష్ట్ర గవర్నరు ప్రారంభోత్సవము చేయవలసినదిగా కోరబడినటుల తెలుస్తోంది. తూర్పుగోదావరిజిల్లా ఎర్రవరంవద్ద ఏలేరుపై దాదాపు రూ 7 లక్షలు పెట్టి జాతీయ రహదారి కట్టే వంతెన ఇంకా ప్రాథమిక ఘట్టంలో ఉన్నది. విశాఖజిల్లాలో పి.త్రవలసవద్ద జాతీయ రహదారిపై ఏడున్నర లక్షలు వెచ్చించి కడుతున్న వంతెన పూర్తి కావస్తోంది.

పశ్చిమ గోదావరి కృష్ణాజిల్లాలను కలపగల అయిదారు లక్షలు వ్యయమయ్యే ఉప్పుటేరువంతెన చాలాభాగం పని పూర్తిఅయినటుల అధికారుల వల్ల తెలుస్తోంది. విజయవాడవద్ద బుడమేరుపై వంతెన రూ 3 లక్షలవ్యయంతో ఆమధ్యనే పూర్తి అయినది.

కర్నూలు-కోయిలకుంట్ల రహదారిపై నొస్సంవద్ద, కోయిలకుంట-బనగానపల్లి రహదారిపై పాలేరు నదిపై రెండు వంతెనలు రు 8 లక్షలు వ్యయమయ్యేవి ఇంకా నిర్మాణంలో ఉన్నవి.

కర్నూలు జిల్లా కాంగ్రెసు సమావేశం

కర్నూలు, డిసెంబరు 24: ఆంధ్ర రాజధాని సమస్య పరిశీలించడానికి గాను కర్నూలు జిల్లా కాంగ్రెసుఅత్యవసర సమావేశం ఈ నెల 27 వ జరుగుతుందని జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు పి. వెంకటసుబ్బయ్యగారు నేడు ప్రకటించారు.

రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులను పంచవర్ష ప్రణాళికలో చేర్చే విషయంకూడా ఆ సమావేశంలో పరిశీలిస్తారు. (పి. టి. ఐ.)

భారత దేశంలో పెర్కిన్స్ డీజెల్ ఇంజన్ల ఉత్పత్తి

మోటార్ల ఉత్పత్తి, వ్యాపారముల విషయంలో దేశీయ ఉత్పత్తి సంస్థను నెలకొల్పాలనే భారత ప్రభుత్వ విధానానికిఅనుగుణంగా పీటర్ బరో, ఇంగ్లండులోని యఫ్. పెర్కిన్స్ లిమిటెడ్ వారు తమ అసోసియేటెడ్ సింప్సన్ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు వారితో కలిసి సుప్రసిద్ధమైన P6. V ఇంజనును ఇండియాలో తయారుచేయగల ఉత్పత్తిసంస్థ స్థాపనకు సన్నాహాలు చురుకుగా జరుపుతున్నారు. యఫ్. పెర్కిన్స్ లిమిటెడ్ [illegible] హెచ్చువేగం కలిగిన డీసెల్ ఇంజన్లను తయారుచేసేవారిలో ప్రపంచమంతటా అగ్రగణ్యులు. 1948 లో సింప్సన్ వారు ఒక అస్సెంబ్లీప్లాంటును స్థాపించటంలో ఈ ఉత్పత్తి కార్యక్రమం అప్పటినుండి కొనసాగుతూ వస్తున్నది. కొన్ని విడిభాగాలను వీరు నాటినుండి తయారుచేస్తున్నారు, కాని [illegible] కారణాలవల్ల, ముఖ్యంగా సరైన సామగ్రి లభించకపోవటంవల్ల ఇంకా అనేక ఉపకరణాలను ఉత్పత్తిచేయ సాధ్యపడలేదు.

ఇప్పుడు ఫ్రాంక్ పెర్కిన్స్ లిమిటెడ్ వారు డీజెల్ ఇంజనను [illegible] ఇండియాలో తయారుచేయటానికి తమ అసోసియేట్లయిన సింప్సన్ అండ్ కంపెనీ లిమిటెడ్ వారికి ఎంతవరకు తోడ్పడ గల అవకాశం ఉన్నదీ స్వయంగా పరిశీలింపవలెను. ఇందుకుగాను ఫ్రాంక్ పెర్కిన్సుగారు ఇండియాకు బయలుదేరారు. జనవరి 10 వ తేదీ మద్రాసు వస్తారు. వీరు దేశంలో పర్యటించనున్నారు. వీరి పర్సనల్ అసిస్టెంటైన యం. ఎ. బ్రిడ్జ్, యం. ఏ. గారు ముందుగానే వచ్చి పెర్కిన్సుగారి పర్యటన కార్యక్రమము ఏర్పాటుచేస్తున్నారు. [illegible] భారతదేశ పరిస్థితులలోను విశేషానుభవము కలవారు.

భారత తంతి & తపాలా శాఖ

ప్రకటన

భారత తంతి & తపాలాశాఖ, ఆంధ్రా సర్కిల్ లోని కొన్ని సబార్డినేట్ ఉద్యోగములకు రిక్రూట్ మెంటు వివరములు:—

ఆంధ్ర సర్కిల్, ఇండియన్ తంతి & తపాలా శాఖలో క్రింద వివరింపబడిన ఖాళీలకు రు. 60-4-120 EB-5-170 స్కేలుయందు గుమాస్తాలు, సార్టర్లు, టెలిఫోన్ ఆపరేటర్లు, టెలిగ్రాఫిస్టులు, పోస్టులలో నియమించుటకు తగిన అర్హతలు గలవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

2. విద్యార్హత, అధమపక్షం మెట్రిక్యులేషను గాని లేక దానికి సమానమైన పరీక్షలో, ఇంగ్లీషు, లెఖలు, భూగోళం, (సోషల్ స్టడీసు) మరియు హిందీ (లేక లోకల్ రీజనల్) భాష పాఠ్యభాగములుగాగలిగి ప్యాసైయుండవలెను.

3. టెలిగ్రాఫిస్టులుగా నియమింపబడుటకు అభ్యర్థులు 17 సం॥ల వయసుకు లోబడియుండరాదు. ఇతర పోస్టుల ఉద్యోగములకు 18 సం॥ల వయసుకు లోబడకుండాను, దరఖాస్తు పంపుటకు నిర్ణయింపబడిన ఆఖరు తేదీనాటికి 23 సం॥లు మించకుండానుయుండవలెను. షెడ్యూల్డుకులములవారికిన్ని, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకున్ను గరిష్ఠవయోపరిమితి 28 సం॥ లు. [illegible] తగ్గింపబడిన సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగులకున్ను సడలింపబడిన వయోపరిమితి 31-12-53 వరకు అమలులో నుండును. అవసరమనితోచిన ఆపైనకూడా యీ సడలింపు పొడిగింపబడును.

4. ఇందుకుగాను ప్రత్యేకముగా నియమింపబడిన డిపార్టుమెంటల్ ఆఫీసర్ల బోర్డుచే అభ్యర్థుల సెలెక్షన్ చేయబడును. ఈ సెలెక్షనులో అభ్యర్థులు పైన తెలిపిన సబ్జెక్టులలో తీసిన మార్కులు ముఖ్యముగా గమనింపబడును. హెచ్చు విద్యాయోగ్యతలుగల అభ్యర్థులకున్ను, తంతి & తపాలా శాఖ పనులలో అనుభవమున్న అభ్యర్థులకున్ను, హెచ్చు మార్కులు యివ్వబడును.

5. సెలెక్టుకాబడిన అభ్యర్థులకు ఉద్యోగములు, వారి వైద్యపరీక్షలో నెగ్గుట, తగిన యోగ్యతలు కలిగియుండుట, ప్రత్యేక పత్రములపై ఆధారపడియుండును. ఇందుకు తగిన ఆధారమును నిరూపింపబడును.

6. ఏ యూనిటులో ఉద్యోగముకావలెనని అభ్యర్థికోరునో, ఆయూనిటు డివిజనలు ఆఫీసరుగారిద్వారా దరఖాస్తులు పొందవచ్చును. మరియు టెలిగ్రాఫీసులుగాను, గుమాస్తాలు, కాకినాడ గవర్నమెంటు టెలిగ్రాఫ్ ఆఫీసులలో గుమాస్తాలుగా ఉద్యోగముకోరువారు, కర్నూలు, డైరెక్టరు ఆఫ్ పోస్టుస్ & టెలిగ్రాఫ్స్ వారి ఆఫీసుద్వారా ఫారము 1 కి ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా ఒకరూపాయిమాత్రము చెల్లించి, పొందవచ్చును. షెడ్యూల్డు తెగలకులకు, షెడ్యూల్డుకులములవారికి దరఖాస్తుఫారము 8 అణాలు మాత్రమే. సదరు సొమ్మును వారి సమీప మందలి పోస్టాఫీసునందు చెల్లించి పొందిన రశీదును ఆయా ఆఫీసర్లకు తమ దరఖాస్తుతో పంపవలెను. దరఖాస్తుఫారములు తీసికొనుటకు ఆఖరు తేది 1954 జనవరి 9. పూర్తిచేసిన దరఖాస్తుఫారములు ఆయా ఆఫీసర్లకు 1954 జనవరి 26 లోపల ఈ దరఖాస్తులను "ఉద్యోగమునకు దరఖాస్తు" అని కవరుపై వ్రాసి రిజస్టరు పోస్టులో పంపవలెను.

7. తమ యూనిట్ డివిజనల్ హెడ్ ద్వారా దరఖాస్తు పంపిననేగాని ఒక అభ్యర్థి దరఖాస్తు అంగీకరింపబడదు. వారే మరొక యూనిట్ ద్వారా దరఖాస్తుచేసియుండిన, ఆ విషయము తమ దరఖాస్తులన్నింటిలోను తెలుపవలెను.

8. ఆఫీసర్లకు పంపు ఉత్తరాలు ఆఫీసర్లహోదాతో పంపవలెనేగాని పేర్లు వ్రాసి పంపకూడదు.

యూనిట్ల వివరము, సదరు యూనిట్ల ఛార్జిలోయుండు ఆఫీసర్లు	ఖాళీలు, సుమారు: ఎస్.సి.	ఎస్.టి.	ఏ.ఐ.	ఇతర తెగలు
గుమాస్తాలు (పోస్టు ఆఫీసులు)				
సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, కర్నూలు	5	2	-	30
సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, నెల్లూరు.	5	2	-	31
సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, గుంటూరు.	4	1	-	24
సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, తూర్పు గోదావరి, రాజమండ్రి.	2	1	-	18
సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, పశ్చిమ గోదావరి, ఏలూరు.	1	-	-	10
సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, కృష్ణ, చిలకలపూడి	3	1	-	17
సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, విశాఖపట్నం, మహారాణిపేట.	4	3	-	24
గుమాస్తాలు (టెలిగ్రాఫ్ ఆఫీసులు)				
గవర్నమెంటు టెలిగ్రాఫ్ ఆఫీసు విజయవాడ, సూపరింటెండెంటు-ఇన్-ఛార్జి, గవర్నమెంటు టెలిగ్రాఫ్ ఆఫీసు, విజయవాడ.	-	-	-	4
గవర్నమెంటు టెలిగ్రాఫ్ ఆఫీసు విశాఖపట్నం, సూపరింటెండెంటు-ఇన్-ఛార్జి, గవర్నమెంటు టెలిగ్రాఫ్ ఆఫీసు, విశాఖపట్నం.	-	-	-	2
గవర్నమెంటు టెలిగ్రాఫ్ ఆఫీసు కర్నూలు & కాకినాడ, డైరెక్టర్ ఆఫ్ పోస్టు & టెలిగ్రాఫ్స్ ఆంధ్రా సర్కిల్, కర్నూలు.	-	-	-	2
గుమాస్తాలు (ఇంజనీరింగు ఆఫీసులు)				
విశాఖపట్నం ఇంజనీరింగు డివిజన్, డివిజనల్ ఇంజనీరు టెలిగ్రాఫ్స్, వాల్తేరు.	2	1	-	13
కర్నూలు ఇంజనీరింగు సబ్ డివిజన్-సబ్ డివిజనల్ ఆఫీసరు టెలిగ్రాఫ్స్, కర్నూలు.	1	-	-	7
సార్టర్సు				
సూపరింటెండెంటు ఆర్. యం. యస్. 'Y' డివిజన్. విజయవాడ.	8	6	2	55
టెలిఫోన్ ఆపరేటర్లు				
విశాఖపట్నం ఇంజనీరింగు డివిజన్-డివిజనల్ ఇంజనీరు టెలిగ్రాఫ్స్, వాల్తేరు.	4	2	-	29
కర్నూలు ఇంజనీరింగు సబ్ డివిజన్-సబ్ డివిజనల్ ఆఫీసరు, టెలిగ్రాఫ్స్, కర్నూలు.	-	-	-	2
టెలిగ్రాఫిస్టులు				
డి డైరెక్టరు ఆఫ్ పోస్ట్సు & టెలిగ్రాఫ్స్ ఆంధ్రా సర్కిల్, కర్నూలు.	4	2	[illegible]	17

డైరెక్టర్ ఆఫ్ పోస్ట్సు & టెలిగ్రాఫ్స్,
ఆంధ్రా సర్కిల్, కర్నూలు.

గన్నవరం (శ్రీ వేదీ గారికి అముదాలపల్లి పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ జేసల్లి నారాయణమూర్తిగారు పూలమాలవేస్తున్న దృశ్యం.

నందికొండ ప్రాజెక్టు వెంటనే నిర్మించాలి

తూర్పు కృష్ణాజిల్లా రైతు కాంగ్రెసు అభ్యర్థన

బందరు, డిశెంబరు 22: అధికోత్పత్తికి విశేషంగా వినియోగపడే నందికొండ ప్రాజెక్టు నిర్మాణం వెంటనే ప్రారంభించి పూర్తి చేయవలసిందిగానూ, ఈ ఫసలీలోనే విజయవాడవద్ద కృష్ణానదికి రోడ్ - రెగ్యులేటర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయవలసిందిగానూ, ధాన్యసేకరణకు అన్ని ప్రాంతాలలో ఏజంట్లను నియమించి రైతుల ధాన్యానికి సక్రమమైన ధరలు లభించేవిషయంలో తోడ్పడవలసిందిగానూ, లోగడ అవిభక్త మద్రాసు శాసనసభలో జమీందారీ రద్దు చట్టానికి ప్రవేశ పెట్టబడిన సవరణ ద్వారా ఆ చట్టాన్ని సవరించవలసిందిగానూ, ఆంధ్రప్రభుత్వాన్ని అభ్యర్థించుచూ ఈ నెల 20వ తేదీన జరిగిన ఒక సభలో తూర్పు కృష్ణాజిల్లా రైతు కాంగ్రెసు కార్యవర్గం తీర్మానాలు చేసింది. తూర్పు కృష్ణా రైతుకాంగ్రెసు అధ్యక్షుడు పామిరెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు.

జమీందారీ రద్దుచట్టానికి గడచిన జూలైనెలలో అవిభక్త మద్రాసు ప్రభుత్వంవారు తెచ్చిన సవరణలను శాసనసభలో కొంతవరకు మాత్రమే చర్చించి, ఆ సవరణలను తాత్కాలికంగా ఆపివేసినందువల్ల న్యాయంగా ప్రభుత్వానికి రావలసిన కోట్లకొలది రూపాయల విలువచేసే వేలాది ఎకరాల భూమి కొంతమంది జమీందారులకు సంక్రమించే ప్రమాద మున్నది కనుక జమీందారీ రద్దు చట్టాన్ని సవరించవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఖోస్లాకమిటీ సిఫార్సుల ప్రకారం కృష్ణానదిమీద నిర్మించబడే ప్రాజెక్టు లన్నింటిలో ముందు నందికొండ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించి పూర్తి చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. బుడమేరు ప్రాజెక్టు, కృష్ణానదికి రోడ్-రెగ్యులేటర్-బ్రిడ్జి నిర్మాణ పథకాలను ప్రభుత్వం ఆమోదించినందుకు సంతోషం ప్రకటిస్తూ వీటి విషయంలో యిక ఆలస్యం జరగకుండా రోడ్ - రెగ్యులేటర్ - బ్రిడ్జి నిర్మాణం ఈ ఫసలీలోనే పూర్తిచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ నూతన ఆహార విధానం, ఆహార ధాన్యాల ధరల నిర్ణయం పట్ల సంతోషం ప్రకటిస్తూ రైతులు అవసర ఖర్చులకుగాను ధాన్యం అమ్ముజూపినప్పుడు మిలు యజమానులు ధాన్యసేకరణ ధరలకంటే తక్కువ ధర లిచ్చి రైతులను నష్టపెట్టకుండా ఉండడానికి వీలుగా వెంటనే ప్రభుత్వం ధాన్యసేకరణ ఏజంట్లను నియమించాలనికోరుతూ వేరొక తీర్మానం చేశారు.

నేడు మొదలు! ప్రధానాంధ్ర కేంద్రములలో!

అశోక్ కుమార్ ప్రొడక్షన్సు వారి

పరిణీత

"పరిణీత"

అశోక్‌కుమార్ * మీనాకుమారి

ఆగ్నేయాసియా ప్రధానుల సమావేశం

(1-వ పేజీ తరువాయి)

అభిప్రాయం వెల్లడించారు.

ఈ సమావేశంలో ఆగ్నేయాసియా దేశాలు తమ స్వతంత్ర ప్రతిపత్తికి భంగపాటు రాకుండా వివిధ సమస్యలనూ చర్చించగలరని తెలుస్తున్నది. ముఖ్యంగా ఈ ప్రాంతీయభద్రత, స్థిరత్వాలను గురించికూడా చర్చించగలరని భావింప బడుతున్నది. అయితే సమావేశంలో ఫలానా అంశాలు చర్చించాలన్న సూచనను సింహళ ప్రధాని చేయలేదు.

ఇటువంటి సమావేశాలు తరచూ జరుగుతూ ఉండాలనికూడా కొన్ని వర్గాల అభిప్రాయపడుతున్నారు.

జెనీవా, డిసెంబర్ 28: కొరియా రాజకీయ సమావేశంలో పాల్గొనవలసిందని తనకుఆహ్వానం వచ్చినా, స్విట్జర్లాండ్ దానిని నిరాకరిస్తుందని స్విస్ ఫెడరల్ కౌన్సిల్ నేడు ప్రకటించింది. అట్లా పాల్గొనటం స్విట్జర్లాండ్ తటస్థ విధానాలకు విరుద్ధమని ప్రకటించింది. ఒకేకొక స్విస్ ప్రతినిధి పాల్గొనటంవల్ల సమావేశం సఫలమయే అవకాశాలు పెరిగేదికూడ లేదని అన్నది.

తెణుకు బి. హెచ్.

వాలీబాల్ - పెనుగొండజడ్ ఎస్. ఎ.జర్. కలంగిబి హెచ్, చెడుకుడు. పెదపాడు బి. హెచ్, పెదపాడు బి హెచ్, ఖోఖో-ఉండి బి. హెచ్. ఉండి బి. హెచ్.

సీనియర్లకుమాత్రం :—బాస్కెట్ బాల్-తణుకు బి. హెచ్, త్రోబాల్-భీమవరం ఎం. ఆర్. కె. బి.,

వ్యక్తిగత పోటీలు

100 మీటర్ల పరుగు—టి. ఎన్ వెంకటాచారి ఏలూరు ఎం. హెచ్ (సీనియర్స్); డి. సాంబమూర్తి-భీమవరం, ఎం. ఆర్. కె. బి. (ఇంటర్మీడియేట్స్), లాంగ్ జంప్-పి.

క్రీడారంగం

నేషనల్ బాడ్మింటన్ ఫైనల్సుకు సేత్, నాటేకర్

మద్రాసు రాష్ట్ర ఒలింపిక్ పోటీలు

పశ్చిమగోదావరి సెంట్రల్ జోన్‌స్కూల్ల ఆటలపోటీలు

రేడియో

శనివారం, డిశంబర్ 26

మదరాసు ధరలు

మదరాసు, డిశంబరు 24:

బంగారు-వెండి నెటిమధ్యాహ్నం 1 గంటకు వరకు 1-కి ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో సహా రూ. 86-14-0

పెట్లాంబంగారు తులం	రూ. 83-4-0
మూస బంగారు	రూ. 81-12-0
సీమవెండి తులం100 కి రెడి	153-8-0
చిల్లర ధర	రూ. 1-9-0

వేరుశనగ:

(581 పౌ॥ 1-కి ఎక్స్‌గోడౌన్ గిడ్డంగులు మెషిన్- సేల్సుటాక్సుతో సహా) రూ. 154-0-0-158

వేరుశెనగనూనె ఎక్స్‌ఫిల్లర్ బిలో 3% (500పౌ.) రెడి చిల్లరధర	రూ. 305-310
కొంకాయనూనె (37½ పౌనులు గల)	
అంబుమార్కు	రూ. 33-0-9
ఎం.ఎన్. బ్రాండ్ డబ్బా	33-4-9
రాజా బ్రాండ్	రూ. 32-12-9

ఆముదం

500 పౌనులు గల బారువ ఒకటికి తిరుపత్తూరు	రూ. 270-0-0
వేలూరు జూపిటర్ బ్రాండ్ 37½ పౌ.	21-0-9

పంచదార

బ్రిటిషు (తెల్లది) (2అందరు)	37-8-9

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(పల్లయిడారు సుబ్బా బుచ్చయ్య గారి వెంకటేశం.)

హైద్రాబాద్, డిశంబరు24:

బంగారం తు. 1-కి	80-9-0
వెండి 100 తు.	149-2-0
పసుపుపల్లా	105-128-8-0
పెసలు	34-0-0-37-12-0
కందులు	38-0-0-40-0-0
మినుములు	38-0-0-42-12-0
లంకలు	39-0-0-41-10-0
ఉలవలు	23-23-8-0
కందిపప్పు పెద్దది	52-0-0-54
కందిపప్పు చిన్నది	44-45
పెసరపప్పు	49-50
వేరుశెనగపప్పు	73-8-0, 78-12-0
మినప పప్పు	57-59
ఆముదాలు	55-12-0
చింతపండు	120-0-0-168-0-0
మిర్చి	185-0-0-300-0-0
కుసుములు	48-52-0-0
సనియాలు	7-8-0
జవాలు	9-0-0-9-4-0
ఉల్లిగడ్డలు	30-0-0-32-0-0
నువ్వులు	70-0-0, 108-0-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, డిశంబరు 24: ఇవాళ బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి.

వెండి (100 తు.)	151-6-0
బంగారం (1 తు.)	82-7-0
సావరిన్	56-4-0

కలకత్తా ధరలు: — 151-9-0 82-10-0 సావరిన్ 56-14-0.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., Madras.